క్లుప్తంగా...

లాల్‌దర్వాజా అమ్మవారికి బంగారు బోనం



అమ్మవారికి బంగారు బోనం తెస్తున్న తహసీల్దార్ షేక్ ఫర్హీన్

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారికి ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ ఫర్హీన్ షేక్ గురువారం బంగారు బోనం సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆమెకు భాజ, భజంత్రీలతో స్వాగతం పలికారు. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి ఛత్రినాకకు చెందిన అఖిల డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం



చార్మినార్: ఈనెల 16, 17న, నిర్వహించే పాతబస్తీ బోనాల ఉత్సవాల్లో కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరినట్లు హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి వీరేంద్రయాదవ్ తెలిపారు. బోనాలను పురస్కరించుకుని ఆయన మంత్రికి ఆలయ కమిటీ తరపున ఆహ్వాన పత్రం అందజేశారు. పాతబస్తీలో ఈనెల 16, 17 తేదీల్లో బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని.. ఈ ఉత్సవాల్లో మంత్రి పాల్గొనాలని కోరామన్నారు.

ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకున్న అదనపు డీజీపీ సౌమ్యామిశ్రా తదితరులు

చాంద్రాయణగుట్ట: బోనాల ఉత్సవాల్లో భాగంగా ఉప్పుగూడ మహంకాళి మాతేశ్వరీ ఆలయంలో అదనపు డీజీపీ సౌమ్యా మిశ్రా, వేద బ్రహ్మ గోపీకృష్ణ శర్మ, జూబ్లీహిల్స్ బీజేపీ నాయకురాలు కీర్తిరెడ్డి బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరీ అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జనగామ మధుసూదన్‌గౌడ్, సభ్యులు నరేందర్‌ముదిరాజ్, చంద్రమోహన్, అనిల్, సుభాష్, శివకుమార్, సతీష్, బాబురావు, భవానీ శంకర్, ఆనంద్ పాల్గొన్నారు.

లక్ష పుష్పార్చన



గౌలిపురా: ఆషాఢమాసం బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా గౌలిపురాలోని మహంకాళి మాతేశ్వరి భారతమాత ఆలయం, కోట మైసమ్మ ఆలయంలో గురువారం హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా కుటుంబసభ్యులతో లక్ష పుష్పార్చన, అమ్మవారికి గాజులతో అలంకరణ, పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలే భాస్కర్ రాజ్, ఆలే జితేంద్ర, మల్లేషంగౌడ్, సుమన్‌కుమార్‌ముదిరాజ్, మధుసూదన్ గిరి, ఆనంద్‌రావు, సాయిబాబా, డల్లు శివ, ఉదయ్‌భాస్కర్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

16న ఫలహారపు బండి ఊరేగింపు



సర్వేశ్వర్ కుమార్

గౌలిపురా: బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16న పటేల్‌నగర్ నుంచి ఫలహారపు బండి ఊరేగింపును నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సాక్కెల్లి సర్వేశ్వర్ కుమార్ తెలిపారు. పటేల్‌నగర్ నుంచి ప్రారంభమయ్యే ఈ ఫలహారపు బండి ఊరేగింపును వైభవంగా నిర్వహించనున్నామన్నారు. పటేల్‌నగర్ ప్రారంభమై సరస్వతీనగర్, లలితాబాగ్ మీదుగా ఉప్పుగూడ మహంకాళి ఆలయానికి చేరుకుంటుందన్నారు. ముఖ్యఅతిథులుగా మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, బీఆర్‌ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి, సీపీఎం నాయకుడు చంద్రమోహన్‌గౌడ్, శ్రీహరి, భూస్ శ్రీను తదితరులు పాల్గొంటారన్నారు.



పోతరాజుల నృత్యాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



గోషామహల్‌లో.. ఎమ్మెల్యే రాజాసింగ్, సురేష్‌కుమార్



పూజలు చేసిన నందకిశోర్‌వ్యాస్ బిలాల్, ముఖేష్‌సింగ్, పరమేశ్వరీ సింగ్, పురుషోత్తమ్‌రావు, రామ్‌చందర్‌రాజ్

అంబరాన్నంటిన బోనాల సంబరాలు



శివశక్తి సేవా మండల్ బోనాల ఉత్సవాల్లో..

అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం జోన్ల పరిధిలో గురువారం బోనాల వేడుకలు కనుల పండువగా జరిగాయి. వాడవాడలా వేదికలు ఏర్పాటు చేసి బోనాల ఉత్సవాలు వైభవంగా చేపట్టారు. పోతరాజుల నృత్యాలు, ఫలహారం బండ్ల ఊరేగింపుతో ప్రాంతాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం జోన్ల బృందం



వేడుకల్లో ఇంద్రాణి మహా విద్యాలయ డైరెక్టర్ మిథిలేష్ కుమార్



చందన్‌వాడిలో ఆశీష్‌కుమార్‌యాదవ్, వనిత



ఘటం ఊరేగింపులో ముత్యాల గోవింద్‌రాజ్



వేడుకల్లో మమతాగుప్తా, సంతోష్‌గుప్తా



గౌలిగూడ మహంకాళి ఆలయ ఉత్సవాల్లో ..



పల్లకీ సేవలో సాయిబాబాచారి తదితరులు



జగదాంబిక మహంకాళికి పూజలు చేస్తున్న దృశ్యం



బోనాలు సమర్పిస్తున్న సిటీ కాలేజీ విద్యార్థులు



లాల్‌దర్వాజా ఆలయం వద్ద..

నేడు బేలా ముత్యాలమ్మకు ఛప్పన్‌భోగ్ అలంకరణ

చార్మినార్: బేలా ముత్యాలమ్మ ఆలయంలోని అమ్మవారికి శుక్రవారం ఉదయం ఛప్పన్‌భోగ్ విశేష అలంకరణ పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇందుకు ఇప్పటికే ఆలయాన్ని అత్యంత సుందరంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఫలపుష్ప అలంకారంతో పాటు మహాహారతి, లలిత సహస్ర నామ పారాయణం తదితర పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పాటిల్ సదానంద్ యాదవ్ తెలిపారు.

ప్రజల సహకారంతో శాంతియుతంగా బోనాలు

గోల్కొండ: ప్రజల సహకారంతోనే బోనాలు శాంతియుతంగా జరుగుతున్నాయని ఆసిఫ్‌నగర్ ఏసీపీ శివమారుతి అన్నారు. గురువారం గోల్కొండ కోటలో 7వ బోనం ఉత్సవాలను ఆయన పరిశీలించారు. అనంతరం మైత్రి కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కోటలో జరిగే 9 పూజలకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని, ఈ బోనాలు శాంతియుతంగా ముగుస్తున్నాయని, మైత్రి కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజల సహకారం వల్లే ఇది సాధ్యమవుతుందన్నారు. మైత్రి కమిటీ సభ్యులు ఇలియాజ్ అక్బర్, ఆబెద్, జంగయ్య, పూస వేణుగోపాల్ ఉన్నారు.

నేడు పాతబస్తీ అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

చార్మినార్: పాతబస్తీలోని ఎనిమిది ప్రధాన ఆలయాలకు విజయవాడ కనక దుర్గమ్మ దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ ఈఓ భ్రమరాంబ, బోర్డు చైర్మన్ రాంబాబు తదితరులు బృందం శుక్రవారం సాయంత్రం సమర్పించనున్నారు. ఉప్పుగూడలోని మహంకాళి అమ్మవారికి ముందుగా పట్టువస్త్రాలు సమర్పించనున్నారని భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రాజ్ తెలిపారు. అనంతరం గౌలిపురా, సుల్తాన్‌షాహీ, లాల్‌దర్వాజా, బేలా, హరిబౌలి తదితర అమ్మవారి ఆలయాలకు సమర్పించిన అనంతరం చివరగా మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు.

బోనాల ఉత్సవాల ఎగ్జిబిషన్ ప్రారంభం

యాకుత్‌పురా: హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం 75వ బోనాల వజ్రోత్సవాల సందర్భంగా గురువారం బోనాల ఉత్సవాల ఫొటో ఎగ్జిబిషన్‌ను దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య ప్రారంభించారు. 74 ఏళ్ల ఉత్సవాలకు సంబంధించిన ఫొటో విశేషాలను ప్రదర్శించారు. ముందుగా మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్థానిక దర్గాలో చాదర్, పూలు సమర్పించిన అనంతరం చిత్ర ప్రదర్శన డీసీపీ సాయి చైతన్య ప్రారంభించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు బహుమతులను మీర్‌చౌక్ ఏసీపీ దామోదర్‌రెడ్డితో కలిసి ప్రదానం చేశారు. అనంతరం అమ్మవారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాందేవ్ అగర్వాల్, కార్యదర్శి దత్తాత్రేయ, ప్రతినిధులు రాజారత్నం, భరత్ ప్రకాశ్, ప్రభాకర్, క్రాంతికుమార్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, కమిటీ ప్రతినిధులు

రోగులకు సహాయం అందించడం అభినందనీయం



జ్యోతి ప్రజ్వలన చేసిన కార్పొరేటర్ శంకర్‌యాదవ్, డాక్టర్లు నాగేందర్, రఫీ, ఏసీపీ దేవేందర్

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా ఆస్పత్రికి వచ్చే రోగులకు తాగునీరు అందిస్తూ తమ వంతు సహాయం అందిస్తున్న భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్) ప్రతినిధులను అభినందిస్తున్నానని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఆస్పత్రి ప్రాంగణంలో బాస్, హెల్ప్ ఏ నీడీ సంయుక్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి ఆర్వో ప్లాంట్ 23వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బేగంబజార్ కార్పొరేటర్ గౌంటి శంకర్‌యాదవ్, గోషామహల్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ నంద్ కిశోర్ వ్యాస్ బిలాల్, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, సుల్తాన్‌బజార్ ఏసీపీ దేవేందర్, బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాస్ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి ఎం రాకేష్, ప్రతినిధులు నర్సింగ్ రావు, విజేందర్, కె రాజు, ఉస్మానియా ఆర్ఎంఓలు డాక్టర్ శేషాద్రి, డాక్టర్ రఫీ, నాయకులు పాల్గొన్నారు.

పథకం ప్రకారమే హత్యకు కుట్ర

మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్

జియాగూడ: గత నెల 20న బేగంబజార్ నుంచి పురానాపూల్ 100 ఫీట్ల జాతీయ రహదారి నుంచి లంగర్‌హౌస్ వెళ్తుండగా జియాగూడ 100 ఫీట్ల రోడ్డులో గుర్తుతెలియని ఓ కారు రాంగ్‌రూట్‌లో వచ్చి తన కారును ఢీకొట్టి వెళ్లిందని మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ అన్నారు. ఈ మేరకు నగర కమిషనర్, సౌత్‌వెస్ట్ డీసీపీ కిరణ్‌ఖారే, కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన ఎడమచేతికి గాయం కూడా అయ్యిందని, సోమాజిగూడలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నానన్నారు. కావాలనే ఎవరో తనను చంపడానికే పథకం ప్రకారం వేగంగా వాహనం నడుపుతూ తన కారును ఢీకొట్టారని తెలిపారు. సంబంధిత పోలీసులు ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరిపించి ఈ కుట్రకు ఎవరు పన్నాగం పన్నారో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్ష పదవికి తులసి శ్రీనివాస్ రాజీనామా



సుల్తాన్‌బజార్: తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సామాఖ్య హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడిగా తన పదవికి రాజీనామా చేసినట్లు తులసి శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్ల సామాఖ్యకు పూర్తి సమయం కేటాయించలేకపోవడం వల్ల తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మకు పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9న సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడింలో గ్రౌండ్‌లో నిర్వహించిన బ్రాహ్మణ గర్జనలో బ్రాహ్మణుల డిమాండ్లను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకురావడంలో సఫలీకృతం అయ్యామన్నారు. అధ్యక్షులుగా అవకాశం కల్పించిన జగన్మోహనశర్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కళలతో మానసిక వికాసం



కళా ఖండాన్ని తిలకిస్తున్న ప్రిన్సిపాల్ గంగాధర్

విజయనగర్‌కాలనీ: దైనందిన జీవితంలోని ఒత్తిళ్లను తగ్గించి మానసిక వికాసాన్ని పెంపొందించే శక్తి లలిత కళలకు ఉందని ఫైన్‌ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ అన్నారు. మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీలో అప్లయిడ్ ఆర్ట్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక బాధ్యత, బాలికలు, మహిళలపై వేధింపులు, ఆహార పదార్థాల వేస్టేజ్, వర్షపునీటిని భూగర్భ జలాలలోకి ఇంకింపచేయుట, ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించుట వంటి అంశాలను ఇతివృత్తంగా తీసుకుని విద్యార్థులు ఏర్పాటు చేసిన కళాఖండాలు ఆలోచింప చేస్తున్నాయన్నారు. అప్లయిడ్ ఆర్ట్స్ విభాగాధిపతి ఎంఎల్ ఆనంద్‌రావు, అధ్యాపకుడు హరీష్‌బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టిన కారు

ఇద్దరికి గాయాలు

గోల్కొండ: ఆగిఉన్న ఆటోను ఫార్చునర్ కారు ఢీకొట్టిన ఘటనలో ఆటోలో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఘట్కేసర్‌కు చెందిన సాబిత్ అలీ, అన్వర్, హీనాభాను గురువారం బంధువులను కలవడానికి ఆటోలో రాందేవ్‌గూడకు వచ్చారు. బంధువులను కలిసి వీరు రాందేవ్‌గూడ నుంచి లంగర్‌హౌస్ వైపు బయలుదేరారు. కాగా ఆర్టిలరి సెంటర్ మెయిన్ రోడ్డు వద్ద ఆటో ఆగిపోయింది. కొద్దిసేపు ఆటోను నెట్టి దానిని స్టార్ట్ చేసే ప్రయత్నం చేశారు. ఎంతకీ ఆటో స్టార్ట్ కాకపోవడంతో సాధిక్ అలీ ఆటోను రోడ్డు పక్కన పెట్టి బయటకు వచ్చాడు. అంతలోనే వెనుక వేగంగా వచ్చిన ఫార్చునర్ కార్లు ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న హీనాబేగమ్, అన్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డవారిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

శుభాకాంక్షలు



యాకుత్‌పురా: సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను ఆల్ ఇండియా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బోద లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి. సుబ్బయ్య గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు న్యాయశాఖ సంఘం సభ్యులు రాకేశ్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన పెంచాలి

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజంలో చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వం రోజుల్లో చిరుధాన్యాలను తినేవారని అందుకే అప్పటి ప్రజలు ఎంతో ఆరోగ్యవంతంగా ఉన్నారన్నారు. అనంతరం ఉషానాగప్రసన్న చిరుధాన్యాల ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీఓస్ జేఏసీ అధ్యక్షుడు గోపిబోయ, ఫౌండేషన్ సీఈఓ పరమేశ్వరి, ఉపాధ్యక్షుడు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉషాను సన్మానిస్తున్న హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

ఈశ్వర చంద్ర ఆస్పత్రిలో రోజువారి ఓపీ సేవలు



సేవలు ప్రారంభించిన విద్యభూషణ్, దుర్గారెడ్డి

అబిడ్స్: లయన్స్‌క్లబ్, సేవాభారతిల ఆధ్వర్యంలో కొనసాగుతున్న డాక్టర్ ఈశ్వర్ చంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆస్పత్రిలో రోజువారి ఔట్‌పేషంట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గతంలో తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు సేవలు చేసేవారు. ఆర్థోపెడిక్, గైనకాలజీ, ఫిజియోథెరపి, డెంటల్, జనరల్ ఫిజిషియన్, ఇతర ఔట్‌పేషంట్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు విద్యాభూషణ్‌తో పాటు సేవా భారతి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారెడ్డి, కార్యదర్శి సుబ్రమణ్యం, కోశాధికారి హరీష్, డాక్టర్ గులాబిరాణి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ విశాల్, డాక్టర్ అనిరుద్, డాక్టర్ హీరా, శశి ఈ ఔట్‌పేషంట్ ప్రారంభోత్సవ సేవల్లో పాల్గొన్నారు.

దర్బార్ మైసమ్మకు పట్టువస్త్రాల సమర్పణ

గోల్కొండ: ఈ సంవత్సరం దర్బార్ మైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ అమర్‌సింగ్ అన్నారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి తరపున అమ్మవారి వృత్తి పని సంఘం వారు గురువారం దర్బార్ మైసమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమర్‌సింగ్ మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, గతవారం జరిగిన అమ్మవారి ఘటం ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి పని వారి సంఘం అధ్యక్షుడు సాయిబాబా చారి, నర్సింగ్, వీర్‌సింగ్, శ్రీకాంత్ చారి తదితరులున్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



సంతోష్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో..



మురాద్ నగర్‌లో...



టోలిచౌకి రవీంద్రభారతి పాఠశాలలో..

గోల్కొండ: మురాద్‌నగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో గురువారం ఎర్త్ వీక్ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అటవీశాఖాధికారి రామలింగం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. పాఠశాల డీన్ ప్రియా మనీష్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులున్నారు.

టోలిచౌకిలో....

టోలిచౌకి సూర్యనగర్ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో ఎర్త్‌వీక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యావరణవేత్త అటవీశాఖాధికారి మహ్మద్‌అన్వర్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. పాఠశాల డీన్ ప్రియామనీష్, ప్రిన్సిపాల్ శశికళ తదితరులున్నారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి

విజయనగర్‌కాలనీ: నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. నేషల్ పేపర్ బ్యాగ్ డేను పురస్కరించుకుని విజయనగర్‌కాలనీ రవీంద్రభారతి పాఠశాల ఆధ్వర్యంలో ఎర్త్‌వాక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ విద్యులత మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే పర్యావరణంపై అవగాహన కల్పించడంతో పాటు దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పేర్కొన్నారు. విజయనగర్‌కాలనీ పోస్టాఫీస్, నైస్ హాస్పిటల్ లేన్, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రభారతి విద్యాసంస్థల డీన్ ప్రియా మనీష్, ప్రిన్సిపాల్ నూరీన్ ఫాతీమా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థుల ర్యాలీ

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో గురువారం ప్లాస్టిక్ వాడకంపై నిషేధం తెలుపుతూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ డీన్ జ్యోతి, డీఐ దయాకర్, ఏడీఐ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రుబీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని ప్రజలకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు